స్వరాష్ట్రంలో కరెంట్ కష్టాల్లేవ్..



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



నగరంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ మెరుపులు ఉంటే పక్క రాష్ట్రాల్లో ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌ప్రగతిపై నిర్వహించిన కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్ వల్లే రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సాధ్యమైందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సూచించారు. సీఎం కేసీఆర్ ను ప్రజలు ఆశీర్వదించి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రవి, డిచ్‌పల్లి డివిజన్ డీఈ ఉత్తమ్ జాడే, ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్మోహన్, సుమలత, ఎంపీపీలు రమేష్ నాయక్, లత కనీరాంసారిక, తహసీల్దార్ పి. శ్రీనివాసరావు, ఎంపీడీవో గోపిబాబు, రాములునాయక్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, రాజ్‌కాంత్‌రావు, ఏడీఏలు శ్రీనివాస్, బాలేష్‌కుమార్, ఏఈలు సాయిలు, పండరినాథ్, శివకుమార్ తదితరులున్నారు.

కేసీఆర్ వల్లే నిరంతరాయంగా విద్యుత్..

నిజామాబాద్‌నాగారం : సమైక్యపాలనలో కరెంట్ ఉంటే న్యూస్ ఉండేదని.. స్వరాష్ట్రంలో కరెంట్ పోతే కథనం అని అవహేళన చేసిన వారికి చెంపపెట్టు సమాధానమని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పవర్ హౌస్‌లో సోమవారం నిర్వహించిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. స్వరాష్ట్రం వస్తే అంధకారం అని అవహేళన చేసిన వారికి సీఎం కేసీఆర్ నిరంతరాయంగా కోతల్లేని కరెంట్ ఇస్తున్నారన్నారు. రాష్ట్రం ఆవిర్భావం రోజు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778, నేడు 18,567 మెగావాట్లకు పెరిగిందన్నారు. రూ. 6 కోట్లతో విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు ఏర్పాటు చేశామన్నారు. మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, ఎస్ఈ రవీందర్, డీఈలు శ్రీనివాస్ రావు, వెంకటరమణ, రాజేశ్వర్‌రావు, ఏడీఈ తోట రాజశేఖర్, చంద్రశేఖర్, అధికారులు పూదరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'బార్' కార్యదర్శికి ప్రశంసాపత్రం



ఖలీల్ వాడి : పదిసార్లు రక్తదానం చేసిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది భాగిచరణ్‌కు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ప్రశంసాపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతుడైన ప్రతిపౌరుడు సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. 10 జూన్ జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌కు సక్సెస్ చేయాలని బార్ అధ్యక్షుడు దేవదాసుతో అన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



ఖలీల్‌వాడి : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం దుబ్బ ప్రాంతంలోని భూ పోరాట కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ ప్రభుత్వానికి ప్రజలు పెట్టిన దరఖాస్తులను నెత్తిన మోస్తూ, కలెక్టర్ చాంబర్‌కి తీసుకెళ్లి జేసీ చంద్రశేఖర్‌కు అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ నగరంలోని కంఠేశ్వర్ శివారులో సర్వేనెంబర్ 171,172 లలో ఉన్న ప్రభుత్వ భూమిలో పోరాటాలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, సీపీఎం నగర కార్యదర్శి పెద్ది సూరి, సుజాత తదితరులున్నారు.

పీపుల్స్ మార్చ్‌లో మాజీ మేయర్



ఖలీల్‌వాడి : కాంగ్రెస్ పార్టీ సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌లో అచ్చంపేట్ నియోజకవర్గంలో సోమవారం కలిసి పాదయాత్ర చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో పీపుల్స్‌మార్చ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీమేయర్ సంజయ్ అన్నారు. ఈ పాదయాత్రకు వచ్చిన మాజీ ఎంపీ హనుమంతురావు,ప్రజాగాయకుడు గద్దర్‌ను కలిశారు.పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టివిక్రమార్కను అభినందించారు.

సునీల్ బన్సల్‌కు సన్మానం



ఇందల్వాయి : సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌కి ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద ఎంపీ అర్వింద్ ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్, పార్టీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, గన్నారం సర్పంచ్ కుంట మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు సంస్కృతిపై పాఠాలు

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం మల్లారం లింగేశ్వరగుట్ట శివాలయంలో లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి బాలయోగి కృష్ణ మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం సంస్కృతి బోధన శిబిరం ప్రారంభమైంది. శిబిరానికి ముఖ్యఅతిథిగా శివానంద స్వామీజీ హాజరయ్యారు. 5 రోజుల పాటు కొనసాగే శిబిరంలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సంస్కృతి బోధన జరుగుతుందని కృష్ణ మహారాజ్ తెలిపారు. విద్యార్థులకు భోజనం, అల్పాహారాలు పాలు పండ్లు ఇస్తామన్నారు.

అంగన్‌వాడీల్లో శ్రీమంతాలు



సిరికొండ : మండలంలోని తూంపల్లి, గడ్కోల్, గోప్య తాండ, గడ్కోల్, ముషీర్‌నగర్, చీమన్‌పల్లి, మెట్టుమర్రి తాండ, కొండూర్ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం సోమవారం నిర్వహించారు. గర్భిణులకు వాయనాలు అందచేశారు. సూపర్‌వైజర్లు ప్రియదర్శిని, విజయరాణి, సర్పంచ్‌లు దేవాగౌడ్, నర్సారెడ్డి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ఖలీల్‌వాడి : నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్ వద్ద ఆర్టీసీ బస్సు బైకును వెనుక నుండి ఢీకొట్టినడంతో ఇరువురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని జిల్లా జీజీహెచ్‌కు తరలించారు. గాయపడ్డ వారు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలిసింది.

ఈసారైనా మెజారిటీ ఇస్తారా..?

- మాధవనగర్ అభివృద్ధికి సహకరిస్తున్నా
- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



భూమిపూజ చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

నిజామాబాద్ సిటీ : గత రెండు ఎన్నికల్లో తనకు మాధవనగర్ గ్రామం నుంచి మెజార్టీ ఇవ్వలేదని, మూడోసారైనా మెజార్టీ ఇస్తారనే నమ్మకంతో ఉన్నట్లు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం మాధవనగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ భూమిపూజ చేసి మాట్లాడారు. మీరు సహకరించకున్నా అభివృద్ధిలో అన్నివిధాలుగా సహకరిస్తున్నానన్నారు. మాధవనగర్ పరిధిలో జరుగుతున్న పనులను చూసైనా తనకు మెజార్టీ ఇవ్వాలన్నారు. రూరల్ నియోజకవర్గంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు రూ. 60 కోట్లు ఇచ్చామంటే అర్థం చేసుకోవాలన్నారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ మోహన్, నిజామాబాద్ మండల జెడ్పీటీసీ సుమలత, నుడా డైరెక్టర్లు సంతోష్, శ్రీహరి, మాధవనగర్ సొసైటీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్, మాధవనగర్ గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరిగౌడ్, కార్యదర్శి దేవారాజు, సభ్యులు తదితరులున్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు మిట్టాపల్లి క్రీడాకారులు



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : ఖిల్లా డిచ్‌పల్లి మండలం మిట్టాపల్లి పాఠశాలకు చెందిన క్రీడాకారులు కిషోర్, శ్రీకాంత్ జాతీయ మినీ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్ఎం సత్యప్రకాశ్ తెలిపారు. ఈనెల 6 నుంచి 8 వరకు ఆంధ్రప్రదేశ్, అనంతపూర్ ఆర్‌టీడీ స్టేడియంలో నిర్వహించనున్న శిక్షణలో పాల్గొంటారన్నారు.

తైక్వాండోలో క్రీడాకారుల ప్రతిభ

నిజామాబాద్ నాగారం : నగరంలోని క్యూరియస్ తైక్వాండో అకాడమీకి చెందిన మాస్టర్స్ వినోద్ నాయక్, రాకేష్ ఈనెల 3 నుంచి 5 వరకు బెంగుళూరులో జరిగిన అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చూపారు. బెంగుళూరులో జరిగిన గ్లోబల్ తైక్వాండో రిఫరీ సెమినార్‌కు హాజరయ్యారు.

చెస్ క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ నాగారం : జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయికి జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించారు. సోమవారం నగరంలోని అభ్యాస స్కూల్‌లో సీనియర్ పురుషుల, మహిళల విభాగంలో ఎంపికలు నిర్వహించారు. పురుషులకు రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 9 నుంచి 11వరకు ఆసిఫాబాద్‌లో మహిళలకు ఈ నెల 10 నుంచి 12వరకు సూర్యాపేట్‌లో జరిగే పోటీలకు వెళ్లనున్నారు. జిల్లా కార్యదర్శి రమేష్, మచ్చ నరేష్ తదితరులున్నారు.

హస్తకళ ప్రదర్శన ప్రారంభం

నిజామాబాద్ సిటీ: నగరంలోని పూలాంగ్‌చౌరస్తా టీటీడీ కల్యాణ మండపంలో కళాభారతి చేనేత హస్తకళ మేళాను మేయర్ దండు నీతూకిరణ్ ప్రారంభించారు. పలు రాష్ట్రాలలో తయారయ్యే ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శనలో ఉంచారని, ప్రతిఒక్కరికి ఉపయోగపడేలా ఈ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. కళాభారతి అధ్యక్షుడు జెల్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కిశోర్ తదితరులున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల రిలే దీక్షలు ప్రారంభం

ఖలీల్‌వాడి : రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలను పాత కలెక్టరేట్‌లో ప్రారంభించడం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ పావని హాజరై మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ. 8 కోట్ల బిల్లులు చెల్లించాలని, పెరిగిన వేతనం ఏప్రిల్ 22 నుంచి చెల్లించాలన్నారు.

రెండేళ్ల ప్రొబెషనరీ పీరియడ్ తర్వాతే..

మోర్తాడ్(బాల్కొండ): కాంట్రాక్టు పద్ధతిలో నియమించబడి రెగ్యులరైజ్ చేయబడిన ఉద్యోగులకు ప్రభుత్వం కొత్త షరతు విధించింది. రెండేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న తరువాతే రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించబడుతారని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో 52 మంది, జూనియర్ కళాశాలల్లో 131 మంది, పాలిటెక్నిక్‌లో 60 మంది, వైద్యారోగ్యశాఖలో 45 మంది ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది.

వెల్‌నెస్ సెంటర్‌లో సదుపాయాలు కల్పించాలి



టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

నిజామాబాద్ నాగారం : నగరంలోని జీజీహెచ్‌లో వెల్‌నెస్ సెంటర్‌ను 4వ అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్‌లోకి మార్చారని పెన్షనర్లు, ఉద్యోగులు, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రవీందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని పెన్షనర్ల భవనంలో సోమవారం నూతనంగా ఎన్నికైన జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఆలుక కిషన్, జనరల్ సెక్రటరీ ఎస్.శేఖర్, కార్యవర్గ సభ్యులను రిటైర్డు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లు, టీఎన్జీవోఎస్, జర్నలిస్టులకు నగదు రహిత చికిత్సలు ఇవ్వాలని కోరారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ వర్కింగ్ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ కలిసి మన డిమాండ్స్ సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాం, ఆశయ్య, శేఖర్, చిట్టి నారాయణరెడ్డి, ప్రసాద్, జగత్‌రెడ్డి, రమణ, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి..



నిజామాబాద్‌నాగారం : ప్రతి ఒక్కరు బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిందేనని మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ అలీం, ఆర్ఐ నరేందర్, ఎమ్‌హెచ్‌వో సాజీద్‌అలీలున్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పర్యవరణాన్ని సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అందరు ప్లాస్టిక్ కవర్‌లు వాడడం మానేయాలన్నారు. జూట్‌బ్యాగ్‌లు ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా జ్యూట్‌బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ నాగారం : లయన్ సహారా ఆధ్వర్యంలో వర్నిరోడ్డులోని బీబీసీ హైస్కూల్‌లో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ వాటికి బహుమతులు అందజేశారు. క్లబ్ సెక్రటరీ ఉదయ సూర్యభగవాన్, ధనుంజయరెడ్డి, దాసరి వివేక్, ప్రవీన్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి హాథ్‌సేహాథ్ జోడో యాత్ర



ఖలీల్‌వాడి : నగరంలో హాథ్‌సేహాథ్ జోడో యాత్ర ఈనెల 7 నుంచి నిర్వహిస్తున్నట్లు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు అన్నారు. సోమవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఈనెల7న గోల్ హనుమాన్ నుంచి బొబ్బిలివీధి, పోచమ్మ గల్లీ, ముదిరాజ్ చౌరస్తా వరకు పాదయాత్ర ఉంటుదని, ముదిరాజ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహిస్తామన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బీన్‌హుందాన్, విక్కీయాదవ్, విపుల్ గౌడ్, వేణురాజ్, బాలనరేందర్‌గౌడ్ ఉన్నారు.

నేడు 'పారిశ్రామిక ప్రగతి' ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్ నాగారం : పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతిని చాటేందుకు వీలుగా మంగళవారం చేపట్టనున్న పారిశ్రామిక ప్రగతి ఉత్సవానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నెలకొల్పిన ఐటీ హబ్ తుది దశ పనులను సైతం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.

రాబోయేది బీజేపీ ప్రభుత్వమే..

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌ను సన్మానించిన ధన్‌పాల్



సునీల్ బన్సల్‌ను సన్మానిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లోభాగంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి విచ్చేసిన బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, తెలంగాణ ఇన్‌ఛార్జి సునీల్ బన్సల్‌కు ఘన స్వాగతం పలికారు. వినాయక్‌నగర్‌లోని హనుమాన్ జంక్షన్ నుంచి చేపట్టిన భారీ బైక్ ర్యాలీ బీజేపీ కార్యాలయం వరకు కొనసాగింది. సునీల్ బన్సల్‌కు ధన్‌పాల్ సూర్యనారాయణ పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ సునీల్ బన్సల్ అడుగు పెట్టిన చోట బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేను కూడా ఇంటి బాట పట్టించేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి, మాస్టర్ శంకర్, సుక్క మధు, ఇప్పకాయల కిషోర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఎర్రం సుధీర్, హరీష్‌రెడ్డి, సంజయ్ పురోహిత్, బంటు రాము, భాస్కర్‌రెడ్డి, ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు విస్మరించి సంబురాలా?

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు చంద్రపు సాయాగౌడ్ పేర్కొన్నారు. సోమవారం మోపాల్‌లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. తహశీల్దార్ లతకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దండు గంగమల్లు, ప్రజాసంఘాల నాయకులు గాజుల గంగారాం, నారాయణ, గంగారెడ్డి, గంగాధర్, గాజుల అమృత, గంగామణి, పద్మ, జయక్క, లక్ష్మి, ఆసియా బేగం పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



సిరికొండ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కలు నాటాలని ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. సిరికొండ సర్పంచ్ రాజారెడ్డి, సూపరిండెంట్ లక్ష్మీపతి, ఏపీవో రాజశేఖర్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌కు అధికారమిస్తే రుణమాఫీ



జక్రాన్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జక్రాన్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడు వినోద్, నాయకులు వసంతరావు తదితరులున్నారు.

ఇందల్వాయి : కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డా.భూపతి రెడ్డి ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. పది గ్రామాల్లో పర్యటించిన ఆయన కుటుంబ సభ్యులు మరణించిన 18 కుటుంబాలను పరామర్శించారు. తిర్మన్‌పల్లిలో హత్యకు గురైన నబీసాబ్ కుటుంబానికి రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. నల్లవెల్లిలో రైతులు నిర్మించుకుంటున్న వంతెనను పరిశీలించారు. పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులున్నారు.

రేషన్ డీలర్ల సమ్మె కొనసాగింపు..?

సుభాష్‌నగర్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ నేడు(మంగళవారం) రేషన్‌డీలర్లు మండలాల వారిగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నారు. డీలర్లు సమ్మె కొనసాగించాలని జేఏసీ కమిటీ సోమవారం సాయంత్రం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో సమ్మె విషయమై రేషన్ డీలర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం అదనపు కలెక్టర్‌ను కలువనున్నారు. సమ్మె సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజాపంపిణీ వ్యవస్థ నిలిచిపోనుంది. జిల్లాలోని 761 షాపులు మూతపడనున్నాయి.

'భారత్ భవన్' శంకుస్థాపనలో జెడ్పీ చైర్మన్



నిజామాబాద్ నాగారం : హైదరాబాద్‌లోని కోకాపేటలో సోమవారం భారత్‌భవన్ శంఖుస్థాపనలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు పూజలు చేశారు. రాష్ట్ర మహిళా ఆర్థిక అభివద్ధి సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ పాల్గొన్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు సీఎం కేసీఆర్‌ను కలిశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,850	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	57,026		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	60	క్యాప్సికం	60	80
బెండకాయ	25	40	గాజరుగడ్డ	35	50
జీరకాయ	30	50	పచ్చిమిర్చి	45	70
దొండకాయ	15	30	దోసకాయ	15	30
జిర్కినుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	15	30
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	30	50	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	40	60
పుదీనా	60	80			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 పరేషాన్-1.30, 4.30
నేను స్టూడెంట్ సర్ - 7.30
బిచ్చగాడు -2 10.30

స్క్రీన్-2 అహింస -10.30
మేమ్ ఫేమస్ 01.35
స్పైడర్ మాన్ -అక్రాస్-4.30
పరేషాన్ -7.30 10.30

స్క్రీన్-3 మేమ్ ఫేమస్ -10.30, 4.30,7.30, 10.40 - అహింస -01.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 స్పైడర్ మాన్ ఎక్రాస్(తెలుగు)-10.00
స్పైడర్‌మాన్ ఎక్రాస్(ఇంగ్లీష్)-1.05,7.20, 10.25
మేమ్ ఫేమస్ -4.10

స్క్రీన్-2 జర హట్‌కే జర బాచకే(హిందీ-)-10.15
ఫాస్ట్ ఎక్స్ -3డీ (ఇంగ్లీష్) 01.10
పరేషాన్ - 4.10
2018 -07.05- మేమ్ ఫేమస్ 10.15

స్క్రీన్-3 మేమ్ ఫేమస్ -10.25
2018-1.35
చక్రవ్యూహం -8.00
అహింస -9.50, 10.30

స్క్రీన్-4 పరేషాన్ -10.45
జర హట్‌కే జర బాచకే(హిందీ) -1.40
నేను స్టూడెంట్ సర్ -4.35 10.20

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	స్పైడర్‌మ్యాన్(తెలుగు)
లలితామహల్	పరేషాన్
విజయ్	2018(తెలుగు)

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిరికొండ : మండలంలోని గడ్డమీది తాండకు చెందిన అజ్మీరా ఎంకుబాయికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ. 31 వేల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్‌యాదవ్ సోమవారం అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల కిషన్, శ్రీను, రవి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రజాపంథా నాయకులు సాయారెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్‌కు వారు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఎర్రన్న, జీపీ కార్మికులు రాజవ్వ, శ్రీనివాస్, బొర్రన్న, సాయవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

ధర్పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో లక్ష్మణ్‌కు వినతి పత్రాన్ని అందించారు. నారాయణ, అశన్న తదితరులున్నారు.

డిగ్రీ కళాశాలలో దశాబ్ది ఉత్సవాలు

ధర్పల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట కిషన్, కళాశాల కల్చర్ కమిటీ సభ్యులు శారద, మహిపాల్, గంగ మోహన్ ,అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ధర్పల్లి: అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహా దానమని ఆజాద్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలో ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరంలో ధర్పల్లికి చెందిన 56 మంది యువకులు శిబిరంలో రక్తదానం చేశారు. ప్రతినిధులు జీషన్ షాహిర్, శ్రీకాంత్, సమీర్ ఉన్నారు.

బ్యాంకు లింకేజీలో ప్రథమ స్థానం సాధించాలి

డిచ్‌పల్లి : గత ఆర్థిక సంవత్సరం లాగే వందశాతం బ్యాంక్ లింకేజీ లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం సాధించేలా కృషి చేయాలని అడిషనల్ డీఆర్‌డీవో మధుసూదన్ సూచించారు. సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని టీటీడీసీలో మాట్లాడారు. స్త్రీనిధి రీజనల్‌మేనేజర్ రాందాస్, డీపీఎంలు శ్రీనివాస్, సంధ్యారాణి, సాయిలు, నీలిమ, మారుతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విప్లవకుమారి, కోశాధికారి వనిత తదితరులున్నారు.

ఐదుగురిపై అట్రాసిటీ కేసు నమోదు

ఇందల్వాయి : ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి వదిలి వెళ్లడంతో మానసికంగా కుంగిపోయి ఉన్న ఎస్సీ యువకుడు నందును కులం పేరుతో దూషిస్తూ, కొట్టి గుండు గీయించినందుకు ఇందల్వాయి మండలం అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన ఐదుగురిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. బాధితుడు నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే జులాయిగా తిరగడం వల్లే ప్రేమించిన అమ్మాయి అతడిని వదిలి వెళ్లిపోయిందని, ఫిర్యాదు అందగానే విచారణ లేకుండా పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేయడంపై గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.